మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## పదేండ్లు ప్రాజెక్టులను
# పట్టించుకోలే..

- నాకెవరు శత్రువులు లేరు.. రాజకీయ ప్రత్యర్థులే..
- పగటి కలలు కనకండి.. మీ కాలం చెల్లింది..
- విద్యాసంస్థలకే నా తొలి ప్రాధాన్యం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మహబూబ్‌గర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ
- మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మహబూబ్‌గర్ బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిరక్ష్యం చేసిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారని అన్నారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఉద్ధండాపూర్ జలాశయం భూనిర్వాసితులకు నిధులు చెల్లించలేదని, సంగంబండ వద్ద బండ పగలగొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో రూపాయి కూడా ఇవ్వలేదని సీఎం ఆరోపించారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా బిడ్డకు సీఎం పదవి దక్కిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో రేవంత్ రెడ్డి పర్యటించారు. జడ్చర్లలో పలు అభివృద్ధి పనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. జడ్చర్ల మండలం చిట్టబోయిన పల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సీఎం, మహబూబ్ నగర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని రేవంత్ రెడ్డి దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టులే ఇప్పటికీ మనకు జీవనాధారమని తెలిపారు. తాను కూడా సాగునీటి ప్రాజెక్టులు, విద్యా సంస్థలకే ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, పీవీ నరసింహారావు ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను పేదలకు పంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు పేదలకు భూమి పంచేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదన్న రేవంత్ పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం వద్ద భూమి లేదని స్పష్టం చేశారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థికసాయం చేస్తోందని గుర్తు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధిపనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. దేశంలో ఏప్రాజెక్టు కట్టినా వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ ఉందన్న సీఎం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లి తట్ట పని, మట్టి పనిచేసిన వాళ్లు పాలమూరు బిడ్డలని తెలిపారు. దేశంలో అత్యంత వెనకబడినమండలం జిల్లాలోని గట్టు మండలమని, ప్రాజెక్టులకు అనుమతులు, నిధులు తెచ్చేందుకే ప్రధాని మోదీని కలుస్తున్నానన్న రేవంత్ రెడ్డి ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని, తర్వాత ప్రజల కోసం కలిసి పని చేస్తామని వెల్లడించారు. తనకు ఎవరూ శత్రువులు లేరని, రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లోనే ఓడించానని, ఎన్నికల తర్వాత తనకు ఎవరి మీద కోపం లేదని, శత్రుత్వం లేదని, పేదరికం, నిరక్ష్యరాస్యత మాత్రమే మనకు శత్రువులుగా భావిస్తామని తెలిపారు.

**మూడేళ్లకే కూలింది..**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన చివరి జీవో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకమని, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ పదేళ్లపాటు నిరక్ష్యం చేశారని అన్నారు. గతంలో పాలమూరు జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదని, మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలెవరినీ తన ఫామ్‌హౌస్‌లోకి రానీయలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత తనదని, పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. పదేళ్లలో రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారని అది మూడేళ్లకే కూలిందని విమర్శించారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇవాళ 3.50 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుపై సన్నబియ్యం ఇస్తున్నామని, మహిళలకు పంపిణీ చేసిన బతుకమ్మ చీరల్లో కూడా కమీషన్లు తిన్నారని తెలిపారు. సూరత్ నుంచి కిలోల చొప్పున చవక చీరలు తెచ్చి నేత చీరలు అని మోసం చేశారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని, అద్దె బస్సులకు యజమానులుగా చేశామని అన్నారు. మహిళలు పెట్రోల్ బంకులు పెట్టుకుంటే భూమి కూడా ఇస్తున్నామని వివరించారు.



సభకు హాజరైన ప్రజలు,పార్టీ శ్రేణులు

## అరుణమ్మను ఓడించాలనే
# 14 సభలకు వచ్చా..
### సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపీగా డీకే అరుణమ్మను పాలమూరులో ఓడించేందుకు తాను 14 సభలకు హాజరయ్యానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహబూబ్నగర్లో త్రిబుల్ ఐటీ కళాశాల ప్రారంభం అనంతరం మాట్లాడారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవడానికి నాలుగు,ఐదు సభలకు వస్తే సరిపోయేదని అరుణమ్మ ఓడించడం కోసమే రావాల్సి వచ్చిందని చెప్పారు. తనతో పాటు ఈ వేదికపై ఉన్న ఎమ్మెల్యేలు నాయకులు అందరూ కలిసి అరుణమ్మ ఓటమికి శాయ శక్తుల కృషి చేశారని చెప్పారు. వంశీచంద్రెడ్డిని మహబూబ్నగర్ ఎంపీగా ఎలాగైనా గెలిపించుకోవాలని తాను 14 సభలకు హాజరైనట్లు తెలిపారు. అయినా మహబూబ్‌నగర్ ప్రజలు అరుణమ్మనే గెలిపించాలని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని ఇప్పుడు అందరూ కలిసి పాలమూరు అభివృద్ధిపై ధ్యాస ఉంచాలని అందుకు తన వంతుగా 100 కృషి చేస్తానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రం పాలమూరు లో సమస్యల పరిష్కారం కోసం ఎంపీ అరుణమ్మతో కలిసి కేంద్రంతో సఖ్యతగా ఉండి పనులు చేసుకుంటామని ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేస్తామని పేర్కొన్నారు.





ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంటరాక్షన్‌లో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

## సంస్కారంతో కూడిన విద్యతోనే
# సంపూర్ణ విజయం

- సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి
- ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో ఇంటరాక్షన్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ
- తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని విద్యార్థులకు మంత్రి సూచన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త :** సంస్కారం, సమాజం పట్ల అవగాహన, బాధ్యత కలిగిన విద్యా బోధనే విద్యార్థులను విజయతీరాలకు చేరుస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ క్యాంపస్ భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మన సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు మాతృదేవోభవ, పితృదేవోభవ అన్నదే మన తొలి పాఠం. అమ్మ ప్రేమలో ఆప్యాయత కనిపిస్తే, నాన్న ప్రేమ మౌనంగా ఉంటూనే మనల్ని ఉన్నత శిఖరాలకు నడిపిస్తుంది. తల్లిదండ్రుల ప్రేమ, గురువుల మార్గదర్శకత్వం.. ఈ రెండూ కలిస్తేనే విజయం మీ సొంతమవుతుంది."అని మంత్రి పేర్కొన్నారు.

**ఐఏఎస్ కావడమే లక్ష్యం...**

ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి అనే ఐఐటీ విద్యార్థి మాట్లాడుతూ తనకు ఐఏఎస్ అధికారి కావడం లక్ష్యమని, జిల్లా వెనుకబాటుతనాన్ని పారద్రోలడమే తమ బాధ్యత అని తెలిపాడు. మీ జీవితంలో స్ఫూర్తి ఎవరని మంత్రిని ప్రశ్నించగా మంత్రి బదులిస్తూ "తల్లిదండ్రులు, గురువులే నా స్ఫూర్తి. కేవలం పుస్తక జ్ఞానమే కాదు.. విజ్ఞత సంస్కారం కలిగినప్పుడే విద్యార్థి పరిపూర్ణుడవుతాడు. సమాజంలో మీరు ఒక భాగం, సమాజానికి తిరిగి -మిగతా4లో..



లక్కీడిప్ ద్వారా రిజర్వేషన్లను ఖరారు చేస్తున్న జిల్లా కలెక్టర్

## అత్యంత పారదర్శకంగా
# రిజర్వేషన్లు ఖరారు
### లక్కీడ్రా ద్వారా మునిసిపల్ రిజర్వేషన్ల ఎంపిక : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సీప్ 2024 సర్వే ఆధారంగా మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీగా రిజర్వేషన్లను అత్యంత పారదర్శకంగా ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ల ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ -మిగతా4లో..

## అనుమానిస్తున్నాడని నెపంతో
# భర్తను చంపిన భార్య
### ఘటన స్థలాన్ని డిఎస్‌పి, సీఐ పరిశీలన

**వనపర్తి క్రైమ్,జనవరి 17 ప్రభాతవార్త:**కట్టుకున్న భర్తను కడతేర్చి ఆత్మహత్యగాచిత్రీకరించేందుకు ప్లాన్ వేసిన సంఘటన మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో చోటు చేసుకున్నది. గ్రామస్తులు, ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు ఏదుట్ల గ్రామానికి చెందిన చిన్న మల్లయ్య (40) శివమ్మ దంపతులు గత కొంతకాలంగా తరచు గొడవ పడే వారని అయితే గ్రామానికి చెందిన శివమ్మకు వేరే ఒకరితో అక్రమ సంబంధం ఉన్నదని వేధించేవాడని వేధింపులతో విసిగిపోయిన శివమ్మ తన భర్తను శుక్రవారం రాత్రి పారతో తలపై కొట్టగా మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే కుటుంబ సభ్యులకు మల్లయ్య మద్యం సేవించి కిందపడి చనిపోయాడని నమ్మించడానికి ప్రయత్నం చేయగా శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గ్రహించి ఎవరో హత్య చేశారనే అనుమానంతో అన్న వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సంఘటన స్థలానికి డిఎస్పి వెంకటేశ్వర్లు సీఐ కృష్ణ పరిశీలించారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

## జిల్లాల రద్దుకు
# సీఎం కుట్ర



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్, హరీష్ రావు

- ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి
- తీవ్రంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- పాలమూరు ప్రాజెక్టు పై కాంగ్రెస్ అలసత్వం.
- కృష్ణా జలాల వాటాపై ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఉమ్మడి మహబూబ్‌నగర్ పార్టీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రివర్యులు హరీష్ రావు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త:** అత్యంత కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సూచించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ పార్టీ నేతలతో వారు సమావేశమయ్యారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. జిల్లాల పునర్విభజన పేరుతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను రద్దు పేరిట రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మాజీ ఎమ్మెల్యేలు,మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో జరిగిన పార్టీ సమావేశంలో ఈ మేరకు కేటీఆర్ వారికి దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, కేసీఆర్ పరిపాలన వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన అత్యంత కీలకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కేటీఆర్ సూచించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మరోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమిష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, మహబూబ్‌నగర్ పట్టణానికి మరియు ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు పోవాలన్నారు. దీంతోపాటు రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ ఆపివేసిందని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. ఉమ్మడి -మిగతా4లో..

# ప్రభుత్వ పాఠశాలలో చదివి సీఎం అయ్యాను

- తెలంగాణ విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- త్రిబుల్ ఐటికి భూమి పూజ,విద్యార్థులతో ముఖాముఖి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త :** విద్యతోనే మార్పు సాధ్యం అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉందని, తెలంగాణ విద్యార్థులు ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు కావాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. అనాడు ఉమ్మడిజిల్లా నుంచి బూర్గుల రామ కృష్ణ తొలిముఖ్యమంత్రి అయ్యారని, మళ్ళీ 75 సంవత్సరాల తర్వాత మన జిల్లాకు సీఎంగా అవకాశం వచ్చిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టెబోయిన పల్లి వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువ జన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, మల్లు రవి, మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తో కలిసి రూ.200 కోట్ల వ్య యంతో చేపట్టే త్రిబుల్ ఐటీ క్యాంపస్ భవన నిర్మాణా నికి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అక్కడే విద్యాశా ఖ ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ స్టాల్‌లను సీఎం, మం త్రులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముఖాముఖీ నిర్వహించారు. త్రిబుల్ ఐటీ విద్యార్థులు పార్థసారధిరెడ్డి,శ్రీవిద్య,జడ్పీ పాఠశాల -మిగతా4లో..















# నెరవేరిన దశాబ్దాల కల

### మక్తల్‌లో కోర్టు ఘనంగా ప్రారంభం

### ఆనందం వ్యక్తం చేసిన మక్తల్ ప్రాంతవాసులు

**మక్తల్ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :** కోర్టు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని ప్రజలు సుఖ సంతోషంగా ఉండేందుకు కృషి చేస్తుందని హైకోర్టు న్యాయమూర్తి, నారాయణపేట అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం మక్తల్ లో జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మరో హైకోర్టు న్యాయమూర్తి మాధవి లత తోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ యజ్ఞస్థలమని గుడ్ గవర్నెన్స్ ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నారాయణపేట, మక్తల్ మోడల్ కోడ్ కావాలన్నారు. న్యాయమూర్తి మాధవి లతో మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారని కోర్టు అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా శాంతియుతంగా ఉంటుందని కోర్టుకు యువ న్యాయవాదులు రావాలన్నారు. మంచి ప్రాక్టీస్ నేర్చుకోవా



నూతన కోర్టును ప్రారంభిస్తున్న జడ్జిలు, జిల్లా కలెక్టర్

లని సాంకేతికంగా ఉపయోగించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019 ముందు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైన గత రెండు సంవత్సరాలుగా మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో మెడికల్, కళాశాల ఆసుపత్రి, రూ. 200 కోట్లతో సమీకృత పాఠశాల



మాట్లాడుతున్న అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అనిల్ కుమార్ జూకంటి

మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో టాప్‌టెన్‌లో ఉన్నామని కలెక్టర్ అన్నారు. ఎస్ఎస్‌జి గ్రూపుల సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మక్తల్ లో కోర్టు ఏర్పాటు చేయడం పట్ల కోస్గి నారాయణపేట్ మక్తల్ ప్రజలకు మరింత చేరువైందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ప్రారంభం అనంతరం జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ ఛార్జ్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సేషన్స్ జడ్జి బోయ శ్రీనివాసులు, నారాయణపేట ఇంచార్జీ ఎస్పీ టి. శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు దత్తాత్రేయ మక్తల్ , దేశాయ్ ప్రకాశ్ రెడ్డి ,న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలి వెళ్లిన మహిళలు

**ఉప్పునుంతల,జనవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సభకు అచ్చంపేట పట్టణంలోని మహిళా సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు,టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు శనివారం అచ్చంపేట మున్సిపల్‌చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడుపాల గోపాల్‌రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం ఆధ్వర్యంలో మహిళలు భారీగా తరలి వెళ్లారు.అదేవిధంగా ఐదో వార్డు కౌన్సిలర్ ఆకుల లావణ్య,12,20వ వార్డు లక్ష్మణ్, మహబూబ్ అలీ, శేఖర్, శ్రీను, ఆరిఫ్‌ల ఆధ్వర్యంలో మహిళలు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలి వెళ్లారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిఎం సభ విజయవంతం చేయడానికి పచ్చజెండా ఊపుతున్న మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

## అయ్యవారిపల్లి స్టేజి వద్ద బెంచీల ఏర్పాటు

**ఉప్పునుంతల, జనవరి 17 ప్రభాతవార్త :** శ్రీశైలంహైదరాబాద్ ప్రధాన రహదారిలోని అయ్యవారిపల్లి స్టేజి వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బెంచిల ఏర్పాటు చేశారు. మండలంలోని అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన తోల వెంకటనారాయణ నిరంజన్ తండ్రిగారి జ్ఞాపకార్థం జాతీయ రహదారి పై ఉన్న అయ్యవారిపల్లి స్టేజి వద్ద శనివారం బెంచ్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అయ్యవారిపల్లి స్టేజి వద్ద బెంచిలు ఏర్పాటు చేయడం శుభ సుచకమని, బస్సు స్టేజ్ వద్ద ఎలాంటి షెల్టర్ లేక ప్రయాణికులు బస్సు కోసం ఎదురుచూసిన సమయంలో కూర్చోవడానికి వీలు లేక నిలబడి పోయే ప్రయాణికులకు ఇలాంటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, దాతలు తోల వెంకట్ నారాయణ , నిరంజన్, వార్డు సభ్యులు సైదుబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బూరం పర్వతాలు, నాయకులు యాదిరెడ్డి, పెద్ద వెంకటయ్య, పుట్ట నరేందర్ రెడ్డి, ఎడ్ల సుధాకర్ రెడ్డి, ప్రసాద్, మర్రిపల్లి నిరంజన్, బోరం యాదయ్య, చీమర్ల శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయ్యావారి పల్లి స్టేజ్ వద్ద బెంచీల ఏర్పాటు

## లావణ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

**గద్వాల జనవరి 17, ప్రభాతవార్త:** కుల ఉన్మాది చేతిలో గురియైన డాక్టర్ లావణ్య కుటుంబాన్ని ఆదుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి జిల్లా కలెక్టర్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. శనివారం డాక్టర్ లావణ్య మృతిపై కలెక్టర్‌తో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని మానవపాడు మండలము, జిల్లాపురం గ్రామంలో ఒక కుల ఉన్మాది మోసానికి డాక్టరైన ఒక పేదింటి బిడ్డ బలికావడంపట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వినతి చేశారు. ఎంతో కష్టపడి తల్లి దండ్రులు కూలిపనులు చేసి చదివించి డాక్టర్ చేసిన అమ్మాయిని, ఒక కుల ఉన్మాదంతో వున్న, ప్రణయ్ తేజ ప్రేమించి కులం తక్కువ అని మోసం చేయటంతో, ఒక నిరుపేద కుటుంబ నుంచి వచ్చిన డాక్టర్ లావణ్య కులరక్కసికి బలైందనీ అన్నారు. ఇంకా 2026 సంవత్సరం వచ్చినా ఇలాంటి కుల ఉన్మాదం ఉండటం సిగ్గుమాలిన చర్యగా ఆయన బాధను వ్యక్తపరుస్తూ సమాజంలో కుల వివక్షను వీడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చనిపోయిన కుటుంబానికి అండగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ నుండి నావంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆ కుటుంబం రెక్కాడితే గాని, డొక్కాడని పరిస్తితి కుటుంబమని అన్నారు. లావణ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకోవాలని రాజీవ్ రెడ్డి కోరారు.



కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న డి సి సి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి

## క్రీడలతో కలిసిన మానవత్వం

**- బాధిత కుటుంబానికి అండగా నిలిచిన క్రికెట్ టోర్నమెంట్**

**ఉప్పునుంతల, జనవరి 17 ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల మధ్య క్రీడలు కేవలం వినోదానికే కాదు,మానవత్వాన్ని చాటే వేదికగా మారింది. మండలంలోని ఈరట్వానిపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఇటీవల కరెంట్ ప్రమాదానికి గురైన గ్రామపంచాయతీ కార్మికుడు సేవ్య నాయక్ కుటుంబానికి రూ. 20 వేల నగదును అందజేసి గ్రామస్తులు తమ మనసు పెద్దదని నిరూపించారు. ఈ టోర్న మెంట్‌లో ఐపీటీ డేర్ డెవిల్స్ జట్టు విజేతగా, ఛాలెంజర్స్ జట్టు రెండో స్థానంలో నిలిచాయి. రెండు జట్ల కు వచ్చిన నగదు ప్రోత్సాహకం నుంచి సహాయ నిధి గా బాధిత కుటుంబానికి అందించి మానవతా దృక్పథానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జట్ల కెప్టెన్లు చంద్రశేఖర్, ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ చిట్టి బాలు నాయక్, ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, గ్రామస్తులు రామచంద్రయ్య గౌడు,టోర్నమెంట్ నిర్వాహకులు చంటి నాయక్, రాజేష్, రాజు, రమేష్ చేతుల మీదుగా సే వ్య నాయక్‌కు నగదు అందజేసి ధైర్యం నింపారు.క్రీడల ద్వారా గెలుపు కన్నా గొప్పది మానవత్వమేనని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది. గ్రామస్తులు ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులను, క్రీడాకారులను అభినందించారు.



ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న క్రీడాకారులు

## నేడు క్యాతన్‌పల్లికి మాజీ ఎమ్మెల్యే రాక

**నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు,ఉపసర్పంచులకు వార్డు సభ్యులకు సన్మానం**

**దామరగిద్ద, జనవరి 17 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలంలోని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులకు నేడు ఉదయం 10.00 గం.లకు క్యాతన్ పల్లి గ్రామ పంచాయతీ దగ్గర సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి హాజరవుతారు.ఆయన చేతుల మీదుగా నూతనంగా గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచులకు వార్డు సభ్యులకు ప్రతి ఒక్కరికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మండల ప్రజా ప్రతినిధులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు మాజీ వార్డు సభ్యులు కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమమును విజయవంతం చేయాలని కావలి గోవిందు గ్రామ సర్పంచ్, మండల అధ్యక్షుడు సుభాష్, కార్యదర్శి వన్నాడి చంద్రకాంత్ కోరారు.



## పాఠశాలల ప్రారంభ సమయాన్ని మార్చాలి

**పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్**



**జడ్చర్ల, జనవరి 17 ప్రభాతవార్త :** తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ప్రారంభ సమయాన్ని గతంలో ఉన్న విధంగా ఉదయం గం.9.45ని. కు మార్చాలని పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. 317 జీ.వో శాపంతో దూర ప్రాంతాల్లో పనిచేయాల్సి రావడతో ఇబ్బందులు ఎదురవుతున్నాయ న్నారు. ఉదయం పాఠశాల ప్రారంభ సమయం కుదించడం,ఎఫ్ఆర్ఎస్ కూడా వుండడంతో మానసిక ఒత్తిడి కి గురవుతున్న ఉపాధ్యాయులు,ఈ ఒత్తిడిలో అతి వేగంగా ప్రయాణం చేయడంతో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయినిలు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం అన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, ప్రభుత్వం వెంటనే పాఠశాలల ప్రారంభ సమయాన్ని గతంలో ఉన్నట్టు గా ఉదయం 9.45 లకు మార్చాలి అని పీఆర్టీయూ టీఎస్ స్టేట్ సెక్రటరీ అమరేంద్ర సాగర్ ప్రభుత్వాన్ని కోరారు.

## రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి

**ఆత్మకూర్ జనవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎకరాకు 5000 రూపాయలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్న నేపథ్యంలో ప్రజాపాలనగాకు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా ఆరువేల రూపాయలు చెల్లిస్తామని రైతులకు డిసెంబర్లోనే రైతు భరోసానిధులు రైతుల ఖాతాల్లో జైమాల్ చేయాల్సి ఉన్నప్పటికీ సంక్రాంతి దాటినా కూడా రైతులఖాతాలో జమచేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఉపాధి కూలీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఎటా 12 వేల రూపాయలు చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి కేవలం రెండు సంవత్సరాల కాలంలో ఒకేసారి 6000 మాత్రమే చెల్లించి ఆ పథకం ఉచితకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అతనిపక్ష పార్టీలకు చెందిన నాయకులు గడ్డమీది శ్రీనివాసులు, అబ్దుల్ ఫయాజ్, రాములు, విజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## కరెంట్ ప్రమాదంతో దగ్ధమైన గుడిసె

**సాయిలు కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్**

**ఉప్పునుంతల,జనవరి17 ప్రభాతవార్త :** శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామానికి చెందిన సాయిలుబతుకుదెరువు కోసం చిన్నగుడిసె వేసుకుని జీవనం సాగిస్తున్న సాయిలు కుటుంబంలో పండుగ రోజు విషాదం నింపింది. పండుగ సందర్భంగా ఆనందంగా గడవాల్సిన పండుగ వేళ, అనుకోకుండా కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె పూర్తిగా దగ్ధమై, వారి జీవితంలో చీకటి నిండింది. క్షణాల్లోనే మంటలు చెలరేగి, నివాసంగా ఉన్న గుడిసెతోపాటు బట్టలు, వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు అన్నీ బూడిదయ్యాయి.ఈఘటనలో సాయిలుకుటుంబం కట్టు బట్టలతోనే రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడింది.తలదాచుకునే గూటి లేక, తినడానికి తిండి లేక ఆ కుటుంబం కంటతడి పెట్టిన దృశ్యం అక్కడున్న వారందరి హృదయాలను కలిచివేసింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వెల్టూర్ గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ గ్రామస్థులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. గుడిసె పూర్తిగా కాలిపోయిందని, జీవనానికి అవసరమైన కనీస వసతులు కూడా లేవని గ్రహించిన వారు మానవీయతతో స్పందించారు. సాయిలు కుటుంబానికి తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యం అందించి, రోజువారీ ఖర్చులు , ఇతర అవసరాల కోసం రూ.5,000 నగదు సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్,ఉప సర్పంచ్ ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యులు బురం నరేష్ , అభితేజ్ రెడ్డి,నాగరాజు, మౌనిక ,భాస్కర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ వంతు భరోసా అందించారు. పండుగ రోజున చోటుచేసుకున్న ఈ విషాద ఘటన గ్రామ ప్రజల మానవీయతను మరోసారి చాటిచెప్పింది. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ద్వారా మనుషుల మధ్య ఉన్న అనుబంధమే నిజమైన సంపద అనే సందేశాన్ని వెల్టూర్ గ్రామం అందరికీ తెలియజేసింది.



బాధితునికి సహాయం అందజేస్తున్న సర్పంచ్ చింతోజు వెంకటేష్

## పేట జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

**నారాయణపేట, జనవరి 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు సంబంధించి వార్డు రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ డిప్ విధానం ద్వారా మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ ప్రక్రియలో నారాయణపేట, మద్దూరు, కోస్గి, మక్తల్ మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ వివరాలను వెల్లడించారు.నారాయణపేట మున్సిపాలిటీ రిజర్వేషన్ వివరాలు:వార్డులు 3, 6, 8, 11, 14, 16, 19 జనరల్ మహిళలకు రిజర్వు కాగా, 1, 4, 9, 12, 24 వార్డులు జనరల్‌కు కేటాయించారు. 5వ వార్డు ఎస్టీ జనరల్‌కు, 7వ వార్డు ఎస్సీకి రిజర్వు కాగా, 13వ వార్డు ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. బీసీ మహిళలకు 2, 15, 17, 20 వార్డులు, బీసీ జనరల్‌కు 18, 21, 22, 23 వార్డులు కేటాయించారు. మద్దూరు మున్సిపాలిటీ రిజర్వేషన్ వివరాలు:వార్డులు 1, 5 ఎస్టీకి, 4, 11 ఎస్సీకి రిజర్వు చేయగా, 8వ వార్డును ఎస్సీ మహిళలకు కేటాయించారు. 2, 14, 15 వార్డులు జనరల్‌కు, 3, 6, 7, 12, 16 వార్డులు జనరల్ మహిళలకు రిజర్వు అయ్యాయి. 9, 10 వార్డులు బీసీకి, 13వ వార్డు బీసీ మహిళలకు కేటాయించారు.కోస్గి మున్సిపాలిటీ రిజర్వేషన్ వివరాలు:1, 3 వార్డులు ఎస్సీకి, 4వ వార్డు ఎస్టీకి కేటాయించారు. 5, 8, 13, 15 వార్డులు జనరల్‌కు రిజర్వు కాగా, 7, 9 వార్డులు బీసీ జనరల్‌కు కేటాయించారు. 2, 10, 11, 14 వార్డులు జనరల్ మహిళలకు, 6, 12 వార్డులు బీసీ మహిళలకు కేటాయించారు.మక్తల్ మున్సిపాలిటీ రిజర్వేషన్ వివరాలు:1, 3, 4 వార్డులు జనరల్‌కు రిజర్వు కాగా, 5వ వార్డు ఎస్సీకి, 8వ వార్డు ఎస్సీ మహిళలకు కేటాయించారు. 6వ వార్డు ఎస్టీకి, 2, 7, 12 వార్డులు బీసీకి రిజర్వు అయ్యాయి. 11, 16 వార్డులు బీసీ మహిళలకు, 9, 10, 13, 14, 15 వార్డులు జనరల్ మహిళలకు కేటాయించారు.

## దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి

**నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్న బిఆర్ఎస్ నాయకులు**

**అలంపూర్ జనవరి 17, ప్రభాతవార్త:**టిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు షేక్షావలి కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. శనివారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,అల్లపూర్ అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పై విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎక్కడైనా ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని అన్నారు. నేషనల్ హైవే 44 పై జరుగుతున్న పనులు చేస్తున్న భ్రమర కంపెనీ మరియు లోకల్ జెసిపి ఓనర్ చేసుకున్న ఒప్పందంపై వారిద్దరి మధ్య తేడా వస్తే మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దగ్గరికి వచ్చిన జెసిపి ఓనర్‌కు ఇవ్వవలసిన పైసల పై సంప్ త్ కుమార్, భ్రమరా కంపెనీ యజమానితో జేసీబీ ఓనర్ అయిన భాషకు 8లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పినందుకు దాన్ని కాస్త ఎనిమిది కోట్లు చేసి ఓ పత్రికలో ప్రచురించి మాజీ ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నారు అన్నారు. నిజంగా బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి మీ బడా నాయకులు ఆక్రమించుకున్న భూదానప్లాట్ ఏమిటో నిరూపిస్తాం అని అన్నారు. అల్లంపూర్ శాసనసభ్యులు ఒక్కరోజు కూడా అల్లంపూర్ అభివృద్ధి గురించి కానీ ఓటు వేయించి గెలిపించిన ప్రజలు గాని వారికి కావా ల్సిన వస్తువులపై ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడానికి వీలు కాదు కానీ అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకుకృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను విమర్శించడం నీకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామిరెడ్డి, గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, వల్లూరు సర్పంచ్ రవి ప్రకాష్, మాస్టర్ షేక్షావలి చారి, రాష్ట్ర టెలికామ్ అడ్వైసర్ కమిటీ మెంబర్ ఇస్మాయిల్,మహమ్మద్ సిరాజ్, అడ్డాకుల రాము,ప్రగటూరు గోపాల్, జగన్మోహన్ నాయుడు, వెంకటేష్, బైలాపురం రమణగారు క్యాతూర్ మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## ఈదమ్మ మాందాతకు ప్రత్యేక పూజలు

### నిర్వహించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, జనవరి 17 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలోని చెర్కూరు గ్రామంలో వెలిసిన ఈదమ్మ మాంధాత ఉత్సవాలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఈదమ్మ మాంధాతకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ కురుమూర్తి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, వెంకట్‌రెడ్డి, నాగులునాయక్, బాల్ చెన్నయ్య, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్, భీమయ్యగౌడ్, శేఖర్ ముదిరాజ్, మైసయ్య, సందీప్, జంగిలి ఆనంద్‌తోపాటు తదితరులు ఉన్నారు.



అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

## గురుకుల ప్రవేశాల కోసం మాదిరి పరీక్ష

**ఆత్మకూర్ జనవరి 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల ప్రవేశపాఠశాలలో ప్రవేశం కోసం నిర్వహించనున్న పరీక్ష కోసం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఉదయం పట్టణంలోని వికాస్ జూనియర్ కళాశాలలో ఉచిత సెమినార్ నిర్వహించడమే కాకుండా గురుకుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత మాదిరి పరీక్ష నిర్వహించినట్లుగా లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ నిర్వాకులు మీర్జా అన్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.గురుకుల విద్యార్థులకు సెమినార్ నిర్వహించడంతో పాటుగా ప్రవేశ పరీక్షలో భయాందోళన తొలగించుట కొరకు ఉచిత మాదిరిపరీక్ష నిర్వహించడంతోపాటుగా దివ్యాంగ విద్యార్థులకు గురుకుల ప్రవేశాలలో ప్రవేశం పొందుటకుగాను ఉచితంగా సిలబస్ మెటీరియల్ అందించనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ఆత్మకూర్ అమరచింత, మదనాపూర్ మండలాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉప్పరపల్లి నుంచి లక్ష్మాపూర్ వెళ్లే రోడ్డు మార్గాన్ని బాగు చేయాలి



ఉప్పరిపల్లి నుంచి లక్ష్మాపూర్ వెళ్లే రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

**ఉప్పునుంతల, జనవరి 17 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరిపల్లి నుంచి లక్ష్మాపూర్‌కు వెళ్లే రోడ్డు మార్గం కేఎల్ఐ సాగునీటి కాలువ నీటి ప్రభావంతో పూర్తిగా దెబ్బతిందని, ఈ రోడ్డును తక్షణమే బాగు చేయాలని ఉప్పరిపల్లి సర్పంచ్ గీతా అమరేందర్ రెడ్డి అధికారులను కోరారు. శనివారం గ్రామంలో ప్రవహిస్తున్న కాలువను అధికారులతో కలిసి పరిశీలించారు. కేఎల్ఐ సాగునీటి కాలువలో చెత్తా చెదారం పేరుకుపోవడంతో నీటి ప్రవాహం దారి తప్పి ఇతర ప్రాంతాల గుండా వెళ్లడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కెఎల్ఐ కాలువను పరిశీలించిన అధికారులు సమస్యను గుర్తించి రోడ్డు మరమ్మతులు చేపట్టి త్వరలోనే బాగు చేస్తామని హామీ ఇచ్చారు.

## మేయర్ అభ్యర్థిగా బిసి మహిళకు కేటాయించడం పట్ల హర్షం

**మహబూబ్‌నగర్, జనవరి 17, ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ తొలి మేయర్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించడం పట్ల బీసీ సమాజ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. మహబూబ్ నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా ప్రకటించినప్పటి నుండి కార్పొరేషన్‌కు తొలి మేయర్‌గా బీసీలకు కేటాయించాలని చాలా సందర్భాల్లో ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగిందని, ప్రభుత్వం బీసీ మహిళను మేయర్ గా ప్రకటించడం పట్ల బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, జనవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికి పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఘనస్వాగతం పలికిన దేవరకద్ర ఎమ్మెల్యే

## యువజన కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శిగా బి.అశోక్

**దామరగిద్ద, జనవరి 17 ప్రభాతవార్త :** యువజన కాంగ్రెస్ దామరగిద్ద గ్రామ ప్రధాన కార్యదర్శిగా బి.అశోక్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నాకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి, మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివ కుమార్‌రెడ్డి కి దామరగిద్ద మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నన్ను నమ్మి నా కోసం నిలబడ్డా యువకుల సహకారంతో ఈ రోజు ఈ గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. యువతే పార్టీకి కీలకమన్నారు యువత పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాలని, పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని తెలిపారు.



## బొక్కలకుంటకు గండిపడి వృధాగా సాగునీరు

**ఖిల్లా ఘనపురం జనవరి 17. ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామానికి సమీపంలో ఉన్న బొక్కలకుంటకు గండిపడి సాగు నీరంతా వృధాగా రోడ్డు వెంబడి పోతుంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అన్నహాడ్ పరిధిలోని పీర్ఖాన్ చెరువుకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీటితో నింపడానికి షాపూర్ బ్రాంచ్ కెనాల్ నుండి పాటు కాలువను తీశారు. పర్వతాపురం గ్రామ సమీపము వరకు తీసి వదిలివేశారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు బొక్కల కుంట వరకు పాటు కాలువ తీశారు. దీంతో సన్నగా సాగునీరు ఆ కుంటలోకి రావడం మొదలుపెట్టింది. గత రెండు రోజులుగా పాటు కాలువ ఉధృతంగా ప్రవహించి కుంట నిండి తూము ద్వారనీరు తక్కువగా నీరు పోతుండడంతో కుంటకు గండిపడి గణపురం పర్వతాపూర్ ప్రధాన రహదారి గుండా సాగునీరంతా పారుతుంది. ఈ నీటితో కుంట లోపల దాదాపు ముగ్గురు రైతులు రెండు ఎకరాలకు పైగా వరి నాటు కోసం కరిగేట్లు చేసుకోవడంతో నీటితో నిండిపోయింది. ఇకనైనా నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకుని వృధాగా పోతున్న సాగునీటిని ఆపాలని కుంటకు వెంటనే మరమ్మత్తులు చేపట్టకపోతే కొత్తగా వేస్తున్న రోడ్డు అంత పాడైపోయే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బొక్కలకుంటకు గండిపడిన దృశ్యం

## దామరగిద్ద మండలాన్ని పేట కోర్టు పరిధిలోకి మార్చాలి

**మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్ డిమాండ్**

**దామరగిద్ద, జనవరి 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న దామరగిద్ద మండలం కోర్టు పనుల నిమిత్తం 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోస్గి వెళ్లాల్సి వస్తుంది. నిత్యం అనేక పనుల నిమిత్తం దామరగిద్ద మండల వాసులు నారాయణపేటకు వస్తూ పోతూ ఉంటారు. కోర్టు నిమిత్తం మాత్రం కోస్గికి వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. మక్తల్ లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న కోర్టు పరిధిలోకి నారాయణపేట కోర్టు పరిధిలోని కొన్ని గ్రామాలు వెళుతుండడం వల్ల మా దామరగిద్ద మండలానికి సంబంధించిన కోర్టు కేసులు నారాయణపేట పరిధిలోకి తీసుకురావాలని ఈసందర్భంగా దామరగిద్ద మాజీసర్పంచ్ రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు.


మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్

## మల్లయ్య తాండలో తాగునీటి సమస్యకు చెక్

**కొత్త బోర్‌వెల్ వేయించిన ఎమ్మెల్యే**

**ధన్వాడ, జనవరి 17 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని ముడుగుల మల్లయ్య తాండలో తీవ్రమైన తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని బోర్వెల్ వేయింపు కార్యక్రమం చేపట్టారు. ఈ బోర్‌నునారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఫండ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ముడుగుల మల్లయ్య తాండ సర్పంచ్ మంగ కేతావత్, ఉపసర్పంచ్ రవినాయక్, వార్డ్ సభ్యులు కామల్యా నాయక్, లక్ష్మి ౖ, పరిబా య్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు మనోజ్ నా యక్ పాల్గొన్నారు. తాండలో గత కొన్ని నెలలుగా ఉన్న తాగునీటి కష్టాల కష్టాల నేపథ్యంలో ఈ బోర్ వేయింపు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించనుం దని స్థానికులు తెలిపారు. గ్రామస్తులు నీటి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


కొత్త బోరు వేస్తున్న దృశ్యం

## మండల విద్యాధికారికి పిఆర్టియు డైరీ అందజేత

**నారాయణ పేట, జనవరి 17 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్‌లో పిఆర్‌టియు ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీని మండల విద్యాధికారి మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్ మండల గౌరవ అధ్యక్షులు ఫజల్ అహ్మద్ పాల్గొని డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ వెంటనే కాంపెన్సేటరీ క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని పి ఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి ప్రాతినిధ్యం సమర్పించారు. దీనికి మండల విద్యాధికారి మాధవి సానుకూలంగా స్పందించి, ఒకటి రెండు రోజుల్లో మంజూరుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి త్వరితగతిన ఉత్తర్వులు వెలువడేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చినందుకు మండల ఉపాధ్యాయుల తరఫున అధ్యక్షులు కోరం గోవర్ధన్ గౌరవ అధ్యక్షులు, ఫజల్ అహ్మద్ ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్నాథ్, భాస్కర్, మహేష్, సలాం, రాములు, సాయప్ప, ఖాజామైనుద్దీన్, లియకతుల్లా, అలాగే ఎమ్మార్సీ సిబ్బంది సరస్వతి, హస్మతుల్లా పాల్గొన్నారు.


మండల విద్యాధికారికి పిఆర్‌టియు డైరీ అందజేస్తున్న దృశ్యం

## సీఎం బహిరంగ సభకు తరలివెళ్లిన మైల శ్రీను

**నారాయణపేట, జనవరి 17 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపాలిటీ మహిళలు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలి వెళ్లారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు రానున్న మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు నారాయణ పేట మున్సిపాలిటీ మహిళలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మహిళా లోకం కదం తొక్కుతూ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సుల్లో సభాస్థలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలు అత్యంత ఉత్సాహంతో సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సీఎం చేసిన ప్రకటనలకు మహిళలు హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.


సీఎం సభకు తరలి వెళ్తున్న మహిళలు

## కేటిఆర్, హరీష్ రావులను
## కలిసిన నియోకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు

**గద్వాల జనవరి 17, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధులతో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుల సమావేశంలో గద్వాల నియోజక వర్గ బిఆర్ యస్ పార్టీ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు సమావేశం అయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రతినిధులతో కలిసి సమావేశంలో బాసు హనుమంతు తో పాటు స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మెన్ డా. ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ లు వున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని వారికి సూచించారు. ఈ ఎన్నికల సందర్బంగా బాసు హనుమంతు, కేశవులు మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీలో బిఆర్ యస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో వార్డుల వారిగా వున్న మాజీల కు, బిఆర్ యస్ పార్టీ యువత విషయంలో ప్రాధాన్యత ఇస్తూ గెలుపు బాటలో దూసుకెళ్తున్నారు. బి ఎస్ కేశవ్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కావడంతో పట్టణంలో వార్డుల వారిగా గెలుపు గుర్రాలను ఎంచుకుంటారని, గద్వాల మున్సిపాలిటీ లో బిఆర్ యస్ పార్టీ గెలుపు ఖాయమనీ వ్యక్తం చేస్తున్నారు.


కేటీఆర్, హరీష్ రావు లను కలిసిన బాసు హనుమంతు, ఆంజనేయులు గౌడ్, బి ఎస్ కేశవ్ లు

# అవగాహనతో రోడ్డు ప్రమాదాలకు చెక్

**విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం : జిల్లా ఎస్పీ**

**డీజీపీ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మక కార్యక్రమం**

**వనపర్తి జిల్లాలో విస్తృతంగా అమలు**

**పాఠశాలలు కళాశాలల్లో**

**రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు**

**ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన**

**వనపర్తి క్రైమ్, జనవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్, అలైవ్ (సురక్షిత ప్రయాణం – క్షేమంగా గమ్యానికి) అవగాహన కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను నిర్లక్ష్యం చేయడమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి తప్పిదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని గుర్తుచేశారు. అరైవ్, అలైవ్ లక్ష్యం – ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యానికి చేరుకోవాలి. అరైవ్, అలైవ్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు పై ప్రయాణించే ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే అని ఎస్పీ స్పష్టం చేశారు. విద్యార్థులు రేపటి బాధ్యతాయుత పౌరులని, రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ట్రాఫిక్ నియమాలు – ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని ట్రాఫిక్ నిబంధనల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల నిరంతర కృషి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ–విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

# మెరుగైన పరీక్షలు, ప్రజా ఆరోగ్య సేవలకు తోడ్పాటు కావాలి

**- జిల్లాలోని పి.హెచ్.సిలలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ**

**- 15 మంది నూతన ల్యాబ్ టెక్నీషియన్‌లకు విధుల నియామక ఉత్తర్వులు జారీ**

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్ష ద్వారా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్లు 15 మంది నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేయుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో విధులలో చేరుటకు రిపోర్టు చేశారు. కొత్తగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్స్‌కు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులలో చేరుటకు నియామక ఉత్తర్వులు సోమవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ అందజేశారు. గ్రామీణ మరియు ట్రైబల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15 మంది ల్యాబ్ టెక్నీషియన్ కొత్తగా చేరడంతో మూత్ర రక్త పరీక్షలకు కొరత తీరిందన్నారు. నూతనంగా ఎంపికైన ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులను ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవ అందించుటకు తోడ్పాటు కావాలని కోరారు. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది భరత్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సంఘ జిల్లా అధ్యక్షులు పి.కళ్యాణ్, రేనయ్య, నూతన ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.


రిపోర్టు చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్

# మక్తల్ కోర్టు ప్రారంభోత్సవ సంబరాల్లో మంత్రి

**మక్తల్ టౌన్, జనవరి 17 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంత్రితో పాటు నియోజకవర్గ ప్రజలు జాతీయ జెండా చేత పట్టి టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని కోర్ట్ కు ఇవ్వడం పట్ల పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. కోర్టు మక్తల్ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల అని నేటికి ఆ కల నెరవేరిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం వల్లనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ.రవికుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, కోళ్ల వెంకటేష్, రహీం పటేల్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సంబరాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

# జోగులాంబ గద్వాల జిల్లాలో రిజర్వేషన్లు ఖరారు

**గద్వాల మున్సిపాలిటీ చైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయింపు**

**ఆలంపూరు ,అయిజ ,వడ్డేపల్లి మున్సిపాలిటీల కు చైర్మన్ పదవులు బి సి జనరల్ కు కేటాయింపు**

**గద్వాల జనవరి 17, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో గల నాలుగు మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. నేటి నుండి జిల్లాలో ఎన్నికల కోలాహలం జోరు అందుకుంది. పలు పార్టీల నుండి అభ్యర్థులు పార్టీ టికెట్ల కోసం వరుసలు కట్టారు. ప్రధాన పార్టీలు కొన్నివార్డుల్లో మాజీలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. రెబల్ అభ్యర్థి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో మహిళకు పెద్ద పీఠం వేసిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో రిజర్వేషన్లు...గద్వాల మున్సిపాలిటీ లో మొత్తం 37 వార్డు లు ఉండగా 27 వార్డును ఎస్టి జనరల్‌కు, 1,6, వార్డులను ఎస్సీ జనరల్, 4,6, వార్డులను ఎస్సీ మహిళలకు కేటాయించారు. 3,13,19,20,21,29,30, బీసీ జనరల్ కు, 8,15,18,33,34,37 వార్డులకు జనరల్ మహిళలకు దక్కాయి .2,10,11,12,16,22,23,26,32,36వ వార్డులు, జనరలకు 5,7,9,14,17,24,25,28,35 వార్డులను కేటాయించారు. వడ్డేపల్లి : మొత్తం పది వార్డులలో ఎస్టి జనరల్ కు 10,ఎస్సీ మహిళలకు 06,ఎస్సీ జనరల్ 07,జనరల్ మహిళలకు 02,08,04జనరల్ స్థానాలు 05,03,బీసీ మహిళలకు 01బీసీ జనరల్ 09ఐజ మున్సిపాలిటీలో 20 వార్డ్ లు ఉండగా జనరల్ స్థానాలు 01,13,16,19జనరల్ మహిళలు 15,11,10,06,03,04,బీసీ మహిళలు 18,20 బీసీ జనరల్ 12,02,ఎస్ సి జనరల్ 05,08,14ఎస్సీ మహిళలు 07,17ఎస్టీ జనరల్ 09అలంపూర్ మున్సిపాలిటీ లో 10 వార్డ్ లు ఉండగాఎస్టీ జనరల్ 10ఎస్సీ జనరల్ 05,ఎస్సీ మహిళలు 08బీసీ మహిళలు 04బీసీ జనరల్ 06జనరల్ మహిళలు 01,02,09జనరల్ 03,07 రిజర్వ్ అయ్యాయి.



గద్వాల మున్సిపల్ కార్యాలయం

# ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ఇలాకాలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్!

**మాజీ వైస్ ఎంపీపీతో పాటు, మరో వందమంది కాంగ్రెస్ లో చేరి**

**అలంపూర్ జనవరి 17, ప్రభాతవార్త :** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అలంపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడికి బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాజోలి మండల మాజీ వైస్ ఎంపీపీ రేణుక రవిరెడ్డితో పాటు జక్కిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సుమారు 100 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈమేరకు శనివారం శాంతినగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని. అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి ,సంక్షేమ పథకాలు చేరుతున్నట్లు తెలిపారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆదిశగా కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ఎల్లప్పుడూకృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ ,ఆర్డిఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి వెంకట్‌రాముడు, ఆంజనేయులు చిన్న శ్రీను రెడ్డి అంజి, తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల సమస్యలే పార్టీల ఎజెండా కావాలి

**అయిజ జనవరి 17, ప్రభాతవార్త:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల సమస్యలే పార్టీల ఎజెండగా కావాలని ఐజ అఖిల పక్ష నాయకులు పేర్కొన్నారు శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో అఖిలపక్ష కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని కరపత్రముల ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల్లో పత్రికల్లో మీడియాలో అఖిలపక్షం స్పష్టం చేస్తుందని ప్రజల ముందు ఉంచే సమస్యల్ని పార్టీలు పరిగణలోకి తీసుకోవాలిఅని అన్నారు. ప్రధానంగా కొత్త బస్టాండు నిర్మాణం ఐజ రెవిన్యూ డివిజన్ గా అలాగే డిగ్రీ కళాశాల ఐటిఐ పాలిటెక్నిక్ మహిళా జూనియర్ కళాశాల ఎస్సీ బీసీ హాస్టల్లో గురుకుల పాఠశాల తదితర విద్యా సమస్తల్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. వచ్చే నూతన అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను యోజన నూతన అసెంబ్లీగా ఏర్పాటు చేయమని పార్టీలచే హామీ తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఐజలో మరో రింగ్ రోడ్డును గద్వాల రైసు, కర్నూల్ రోడ్డు కలుపుతూ ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా కొత్త బస్టాండ్, దుర్గా నగర్, టీచర్స్ కాలనీ, గాజుల వీధి, భరత్ నగర్, వేదనగర్, మాదిగ వాడ, మాల పేట తదితర అనేక వీధులలో సిసి రోడ్లు వేసి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలిని ముఖ్యంగా 20 సీట్లు 10 సీట్లు 10 ఫీట్ల రోడ్డు ఎక్కువగా ఐసోలో ఉన్నాయి. అనేకమంది ఇరుకు రోడ్లలో మెట్లు నిర్మించి ఇతరత్రా నిర్మాణాలు వేసి ప్రజల రవాణాకు అడ్డంకిక మారుతున్నాయి గనుక వీటిని నిర్మోహమాటంగా తారతమ్యాలు లేకుండా పలుకుబడి చూడకుండగా తొలగించి రవాణా మెరుగుపరచాల తెలిపారు పై డిమాండ్లతో పాటు ఇంకా అనేక సమస్యల్ని గుర్తించి పార్టీల ముందు అఖిలపక్షం నివేదిస్తుందని అఖిలపక్షం అడిగే ప్రశ్నలు ప్రజల సమస్యలుగా భావించి ఆయా పార్టీలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

## ఆలయంలో ప్రత్యేక పూజలు


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 17 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ యాదవ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ యాదవ సోదరులు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బసనమోని శ్రీను ముదిరాజ్, వార్డ్ సభ్యులు గోసుల కొండయ్య, జంగిలి ఆనంద్, క్యాసరపు వెంకటయ్య, ఎండీ.అలీ, పరమేష్, అమర్నాథ్, శ్రీశైలం, కొండల్, సాయిలు, మల్లయ్య, వెంకటయ్య, చిట్టయ్య, మహేష్, సాయిబాబు తదితరులు ఉన్నారు.

## సీఎం సోదరుడు
## ఎనుముల కృష్ణారెడ్డికి సన్మానం


ఎనుముల కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి శనివారం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి నివాసానికి విచ్చేసిన సందర్భంగా యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్‌లు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో రిటైర్డ్ ఉపాధ్యాయులు యెన్నం కృష్ణారెడ్డి, శశిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ క్యాసారపు వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**అలంపూర్ జనవరి 17, ప్రభాతవార్త :** అలంపూర్ నియోజక వర్గం తిమ్మాజీ పల్లి గ్రామానికి చెందిన పరుశురాముడు కుమారుడు దినేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ రూ.2,50,000/ రెండు లక్షల యాభై వేల రూపాయల విలువగల ఎల్‌ఓసికాపీని వారి కుటుంబ సభ్యులకు శాంతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో అందచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తిమ్మాజిపల్లి సర్పంచ్ నగేష్ పాల్గొన్నారు.

## ఉత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**అలంపూర్ జనవరి 17, ప్రభాతవార్త :** అలంపూర్ లోని శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 23 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆలయ ఈవో దీప్తి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే ఫిబ్రవరి 14 నుంచి 18 వరకు నిర్వహించు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలకు కూడా రావాల్సిందిగా కలెక్టర్ ను ఆలయ ఈవో ఆహ్వానించడం జరిగింది.

## శివయ్య కళ్లు తెరిచాడు..

### విగ్రహానికి భక్తుల ప్రత్యేక పూజలు



నర్వ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో శివుడు విగ్రహం

**నర్వ, జనవరి 17 ప్రభాతవార్త :** కలియుగంలో ఎన్నో వింతలు, విచిత్రాలతో పాటు అప్పుడప్పుడు అద్భుతాలు కూడా జరగడం మనం చూస్తుంటాం. అయితే ఇప్పటి దేవుడ్ని విగ్రహాల రూపంలో మాత్రమే చూసే భక్తులకు ఒక్కసారిగా ఆ విగ్రహాల్లో కూడా కదలికలు, చలనాలు ఉన్నాయంటే ఏమంటారు. ఎవరైనా ఖచ్చితంగా ఇది దైవానుగ్రహమే అంటారు. లేదంటే భగవంతుని మహిమగానే చూస్తారు. పేట జిల్లాలోని నర్వ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివుడు విగ్రహం కళ్లు తెరిచినట్లు కనిపించడంతో భక్తులు, శివ స్వాములు ఆశ్చర్య పోయారు. ఇదంతా శివుడు మూడో కన్ను తెరిచాడని.. భక్తుల మొర ఆలకించారని నమ్ముతూ మొక్కులు తీర్చుకుంటున్నారు .సాయంత్రం దీపారాధన సమయంలో ఆలయంలో వెలిగించిన దీపాల కాంతి, ప్రశాంతమైన ఆలయ వాతావరణం కలిసి ఈ దర్శనానికి మరింత దైవత్వాన్ని చేకూర్చాయి. స్వామి ముఖంపై పడిన వెలుతురు వల్ల కళ్ల భాగం స్పష్టంగా కనిపించడంతో భక్తులు దీనిని దైవ అనుగ్రహంగా భావిస్తున్నారు. ఈ దర్శనం మాటలకందని అనుభూతిని కలిగించిందని, ఇది భక్తికి లభించిన వరమని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది.

## అత్యంత పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు

మొదటి పేజీ తరువాయి భాగం..

స్థానిక సంస్థలు యాద య్యా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, సీప్ 2024 సర్వే జనాభా ప్రతినిధ్య ప్రాతిపదికన మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీ రిజర్వేషన్లను అత్యంత పారదర్శకంగా ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరీలలో మహిళలకు కేటాయించాల్సిన వార్డులను లక్కీ డ్రా (లాట్ సిస్టం) ద్వారా ఎంపిక చేశామన్నారు. రిజర్వేషన్ల ఖరారు అనంతరం గెజిట్ విడుదల చేసి, తదుపరి జాబితా ప్రతులను కలెక్టరేట్, సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు, ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాల రద్దుకు సీఎం కుట్ర

మొదటి పేజీ తరువాయి భాగం..

మహబూబ్నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, ఈ మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆ ఎన్నికల స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు. ఈ సమావేశం సందర్భంగా ప్రతి పార్టీ నేత తమ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పరిస్థితులను, సంసిద్ధతను పార్టీ నేతలకు వివరించారు. పాల్గొన్న మాజీ మంత్రులు డా. సి.లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ లు చల్లా వెంకట్రామిరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, వనపర్తి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గద్వాల ఇన్ ఛార్జ్ హనుమంతు నాయుడు పాల్గొన్నారు.

## సంస్కారంతో కూడిన విద్యతోనే సంపూర్ణ విజయం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉంది" అని మంత్రి సమాధానం ఇచ్చారు.

**అమ్మాయిల చదువుకే పెద్దపీట..**

అనంతరం శ్రీవిద్య అనే విద్యార్థిని మాట్లాడుతూ..తాను యూపీఎస్సీ ఎగ్జామ్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐఏఎస్ అవుతానని ఆత్మవిశ్వాసంతో చెప్పింది. మంత్రి స్పందిస్తూ "చదువులో, నాయకత్వ లక్షణాల్లో అమ్మాయిలే ముందుంటున్నారు. మనముఖ్యమంత్రికి కూడా ఆడపిల్లల చదువంటేనే ఎక్కువ మక్కువ" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బాలికల విద్య కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. విద్యార్థిని ఇంగ్లీషులో మాట్లాడిన తీరు, ఆమె కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వేదికపైనే రియల్ ఇన్‌స్పిరేషన్‌ఐఏఎస్ కావాలన్న విద్యార్థుల లక్ష్యాలకు మంత్రి అక్కడికక్కడే స్ఫూర్తిని నింపారు. వేదికపై ఉన్న విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, మహిళా ఐపీఎస్ అధికారినిని విద్యార్థులకు చూపిస్తూ.. "మీరు కోరుకున్న లక్ష్యానికి ప్రతీకలు ఇక్కడే ఉన్నారు. యోగితా రాణా కశ్మీర్ నుంచి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకోండి" అని వారిని విద్యార్థులకు పరిచయం చేశారు. ముగ్గురు అధికారిణులతో మాట్లాడించి, విద్యార్థినులు ఇన్‌స్పైర్ అయ్యేలా చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే, ఎంపి కృషి

### మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎస్సీలకు 5, ఎస్టీలకు 2 కార్పొరేటర్ స్థానాలు

**మహబూబ్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కార్పొరేటర్ స్థానాలు పెంచాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు నిన్న (శుక్రవారం) సాయంత్రం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి , మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీకి, ఎమ్మెల్యేకి వారు తమ డిమాండ్‌ను వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , ఎంపీ తో కలిసి సీఎం కార్యాలయం (సిఎంఒ)తో చర్చించి, ఎస్సీలకు 5 కార్పొరేటర్ స్థానాలు, ఎస్టీలకు 2 కార్పొరేటర్ స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ విజ్ఞప్తికి ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించి, సంబంధిత జీఓ (ప్రభుత్వ ఉత్తర్వు)ను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనిపై దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

**మహబూబ్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ నగరంలోని తిరుమల దేవుని గుట్ట వద్ద స్వయంభువుగా వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో మల్టీపర్పస్ షెడ్ నిర్మాణపుపనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ షెడ్ నిర్మాణానికి ముడా నిధుల నుంచి రూ.19 లక్షలు వెచ్చించి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పురాతనమైన ఈ స్వయంభూ శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. స్వామి వారి అనుగ్రహం పట్టణ ప్రజలపైన సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనం స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్పి వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సీజే బెనహర్, సాయి బాబా, ముకుంద రమేష్, ఫక్రు , కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : సర్పంచ్

**రాజాపూర్, జనవరి 17 ప్రభాతవార్త :** బాల్యవివాహాలు చట్టారీత్యా నేరమని 18 సంవత్సరాల్లోపు బాల బాలికలకు వివాహం చేస్తే అందుకు జైలుశిక్షతో పాటు జరిమానాలు ఉంటాయని రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావలి రామకృష్ణ అన్నారు. శనివారం రాజాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్, బాల్య వివాహాల నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావలి రామకృష్ణ మాట్లాడుతూ అనేక కారణాలు వల్ల చిన్న వయస్సులోనే వివాహాలు చేయటం సరైనది కాదన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేయటం వల్ల అనారోగ్య సమస్యలతో పాటు శారీరక సమస్యలు ఏర్పడతాయన్నారు. ముఖ్యంగా బాల బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నైముద్దీన్, శంకర్ బాబు, బుచ్చిరెడ్డి, పద్మయ్య, మహమ్మద్ జహంగీర్, కటికే బాల్ రాజ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

### దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ బిసి మహిళ

**దేవరకద్ర, జనవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఈమేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేయగా, అన్ని మున్సిపాలిటీలకు రిజర్వేషన్ జాబితా విడుదలైంది. రిజర్వేషన్ల ఖరారుతో ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతం కానుందని, త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అభ్యర్థులు రాజకీయ పార్టీల నేతలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ బిసి మహిళ రిజర్వేషన్ కాగా1 వార్డ్ జనరల్ మహిళ, 2 వార్డ్ ఎస్టి జనరల్, 3 వార్డు బిసి మహిళ, 4 వార్డు బీసీ జనరల్, 5 వార్డ్ ఎస్సీ మహిళ, 6 వార్డు జనరల్ మహిళ, 7 వార్డ్ జనరల్ ,8 వార్డ్ బిసి జనరల్ ,9 వార్డ్ ఎస్సీ జనరల్, 10 వార్డ్ జనరల్ మహిళ, 11 వార్డ్ మహిళా జనరల్ 12 జనరల్.

# మరుపురాని రోజు..



సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 17 ప్రభాతవార్త:** ఇది మరుపురాని రోజు. మనం ఎందుకోసం పోరాడామో తెలంగాణను ఎందుకు సాధించుకున్నామో, అందుకు అనుగుణంగా తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన పాలమూరు జిల్లాకు అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదన్నది వాస్తవం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంవిఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో జరిగిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరు జిల్లా సహజ వనరులు లేని ప్రాంతమని, నదులు, అడవులు, ఖనిజ సంపద లేవని తెలిపారు. భగవంతుడు మనకు ఇచ్చిన ఏకైక వరప్రసాదం సరస్వతి కటాక్షం (విద్య), కృష్ణానది నీళ్ల మాత్రమేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానది నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టి, మన పాలమూరు రైతులకు ద్రోహం చేశారని, ప్రాజెక్టులు కట్టకుండా మోసం చేశారని, విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఒకలా, ఏర్పడిన తర్వాత మరోలా మనలను నిర్లక్ష్యం చేసిన గత బీఆర్ఎస్ పాలకులు పాలమూరును వెనక్కి నెట్టే ప్రయత్నం చేశారని, కానీ, ఈ పరిస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని ఈ సందర్భంగా స్పష్టంగా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. గత పాలకులు తడి గుడ్డలతో గొంతులు కోసినట్టుగా, మనలను అతలపాతాళంలోకి నెట్టే ప్రయత్నం చేశారన్న విషయాన్ని సీఎం అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించారని చెప్పారు. అందుకే పాలమూరు జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రి గారికి రుణపడి ఉంటుందన్నారు. గత పదేళ్ల కాలంలో పాలమూరుకు ఒక కాలేజీ లేదు, ఒక విశ్వవిద్యాలయం లేదు, పేరు చెప్పుకునే ఒక్క ఉన్నత విద్యాసంస్థ కూడా రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు మేధావుల ఆకాంక్ష ట్రిపుల్ ఐటీ. ఆ కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అని, వలసలు పోతున్న ప్రజలనే కాదు, కనుమరుగవుతున్న విద్యను కూడా పాలమూరు గడపలోకి తీసుకువచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి గారు అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు కు ట్రిపుల్ ఐటీ కోసం అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అనుమతి ఇవ్వడమే కాకుండా, భూమిపూజకు తానే వస్తానని హామీ ఇవ్వడం ఆయనకు పాలమూరు పైన ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. ఇది కచ్చితంగా భగవంతుడి నిర్ణయమే, ఆ భగవంతుడు పంపిన స్వరూపమే మన ముఖ్యమంత్రి అని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం మహబూబ్‌నగర్‌కు శాపంగా మారిందని. దానికి పరిష్కారంగా రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 220 కోట్లతో శాశ్వత తాగునీరు పరిష్కారం కోసం, అలాగే 200 కోట్లతోనూ ఇంటిగ్రేటెడ్

## పాలమూరు భవిష్యత్తుకు అద్భుతమైన ఘట్టం
### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి, 40 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, 20 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఈ రోజు శంకుస్థాపన చేయడం సంతోషదాయకం అని అన్నారు. ఉమ్మడి జిల్లా ఆత్మ మహబూబ్‌నగర్ కార్పొరేషన్, ఆ ఆత్మను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. గత పాలకులు మహబూబ్‌నగర్ గొప్పతనాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రపంచానికి పాలమూరు గొప్పతనాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్‌నగర్‌ను మహానగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఎంబీఎస్ డిగ్రీ కళాశాల స్థాపించి 60 ఏండ్లు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ తరుణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం మహబూబ్‌నగర్ చేసుకున్న భాగ్యమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లలో ప్రభుత్వం పనిచేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించడం అరుదైన, చారిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. రాజకీయాలు కాదు, అభివృద్ధియే లక్ష్యంగా ఒక తల్లి బిడ్డలుగా, ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తున్నామని, అది కేవలం మన పాలమూరు బిడ్డల వల్లనే సాధ్యం అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరును ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చిన ముఖ్యమంత్రి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ సహకారంతో మెడికల్ హబ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని, అలాగే ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటుకు చేస్తున్న కృషికి మనం కృతజ్ఞతలు తెలపాలని ఆయన కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వెంట మనమంతా నడవాలని పిలుపునిచ్చారు. రైజింగ్ తెలంగాణ 2047 , అలాగే విజన్ పాలమూరు 2047 ముఖ్యమంత్రి మనసులో స్పష్టంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

### శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 17 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణం, మండలం, పెబ్బేరు పట్టణం, మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వనపర్తి మండలం, పట్టణానికి సంబంధించి 36 మంది లబ్ధిదారులకు, పెబ్బేరు పట్టణం, మండలం లబ్ధిదారులకు మంజూరైన 36చెక్కులను మొత్తం 72చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులకు ఎలాంటి పైరవీ కారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, వనపర్తిమండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలిక ఎన్నికల మహిళా స్థానాల రిజర్వేషన్లు ఖరారు

**గద్వాల జనవరి 17, ప్రభాతవార్త:** పురపాలిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు నిబంధనల ప్రకారం మహిళ రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతల సమక్షంలో డిప్ ద్వారా గద్వాల, ఐజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన మహిళ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేశారు. స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ స్థానాల్లో మహిళలకు కేటాయించాల్సిన 50 రిజర్వేషన్లను డిప్ విధానంలో ఖరారు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలోని 3మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి17 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయంలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలోజిల్లాలోని మున్సిపల్ వార్డులవారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 19 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన : ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్

**లింగాల, జనవరి 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ కోదండరామలయంలో ఆవరణలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలపై ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు అని అన్నారు. రోడ్డు దాటే సమయంలో పాదాచారులు జాగ్రత్తలు పాటించాలని, చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### టీయుడబ్లుజె(ఐజెయు)

## జిల్లా అధ్యక్షుడి అరెస్ట్,విడుదల

**భూత్పూర్, జనవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజెయు) మహబూబ్‌నగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్‌ను భూత్పూర్ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేసి, వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఎన్టీవీతో మరికొంత మందిచానల్ జర్నలిస్టులను అరెస్ట్ చేసిన నేపథ్యంలో జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను దృష్టిలో ఉంచుకుని నాగరాజ్‌గౌడ్‌ను ఆయన సొంతూరు భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామంలో భూత్పూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని భూత్పూర్ పీఎస్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్‌ను విడుదల చేశారు. విషయం తెల్సుకున్న పలువురు జర్నలిస్టులు పీఎస్‌కు చేరుకున్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి తోపాటు మరికొంతమంది జర్నలిస్టులు పీఎస్‌కు చేరుకున్నారు.

**అరెస్ట్ అమానుషం**

ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను కాలరాసే ఇలాంటి చర్యలు అమానుషమని పలువురు జర్నలిస్టులు పేర్కొన్నారు. ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టులను అక్రమంగా అరెస్టులు చేయడం, నిర్బంధించడం వంటి చర్యలు అప్రస్వామికమని పేర్కొన్నారు. పోలీసుల అరెస్ట్ చర్యల్ని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డితో పాటు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొడుగు వెంకటయ్యలు వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

### భూత్పూర్ మున్సిపాలిటీ

## రిజర్వేషన్లు ఖరారు

**-చైర్మన్ ఎస్టీ జనరల్‌కు,పదింట ఐదు మహిళలకు**

**భూత్పూర్, జనవరి 17, ప్రభాతవార్త :** త్వరలో జరిగే భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికలకు శనివారం సాయంత్రం రిజర్వేషన్లు ఖరారు చేశారు. చైర్మన్ స్థానం ఎస్టీ జనరల్‌కు కేటాయించగా, మున్సిపాలిటీలోని పదివార్డులలో వివిధ కేటగిరిలలో ఐదు స్థానాలు మహిళలకు దక్కాయి. ఒకటవ వార్డు(సిద్దయ్యపల్లి, రాందాస్‌తండాలు)జనరల్ మహిళకు కేటాయించారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి సీఎం అయ్యాను

మొదటి పేజీ తరువాయి భాగం..

విద్యార్థినులు ఆరాధ్య, ఉజ్వల, అఫ్సాన్‌లు మహబూబ్ నగర్ జిల్లాలో ట్రిబుల్ ఐటీ కళాశాలను నిర్మించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్య పట్ల ముఖ్యమంత్రిగా మీరు చూపిస్తున్న శ్రద్ధగా సదా కృతజ్ఞతలు అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తరపున జిల్లా ఇంఛార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ విద్యార్థులతో ముచ్చటించి వారి వారి జీవిత ఆశయాలు లక్ష్యాలను అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే నాగార్జున సాగర్, శ్రీశైలం, ఎస్.ఆర్.ఎస్పిల నిర్మాణం జరిగింది. ఆయన స్ఫూర్తితో నేను కూడా ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పై దృష్టిపెట్టాను. ఎడ్యుకేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ప్రాబ్లం ఇరిగేషన్ ఈజ్ గోయింగ్ టు సాల్వ్ యువర్ ఫుడ్ ప్రాబ్లం అని తెలిపారు. లాంగ్వేజ్ ఈజ్ ఏ కమ్యూనికేటివ్ వెపన్ నాలెడ్జ్ సంథింగ్ ఫ్రమ్ యు కెన్ కమ్యూనికేషన్ లాంగ్వేజ్ ఈస్ కమ్యూనికేషన్.. బట్ నాలెడ్జ్ క్రియేట్ ఎనీ థింగ్ అని పేర్కొన్నారు. జీవితంలో ఎదగాలంటే కష్టపడడం, భాష రావడం, అవగాహన కావాలి. జ్ఞాన సంపద పెంచుకోవాలి. ముఖ్యంగా చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలి అని సీఎం సూచించారు. మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నేను మొట్టమొదటిసారి ప్రజా జీవితంలోకి ఎంటర్ అయింది ఇక్కడనే. మిడ్జిల్ మండలం జిల్లా పరిషత్ మెంబర్ గా 2006లో జడ్పిటిసి 2007లో ఎమ్మెల్సీ, 2009లో ఎమ్మెల్యే, 2014లో మళ్ళీ ఎమ్మెల్యే, 2019లో పార్లమెంట్ సభ్యుడిగా 2023లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 17 సంవత్సరాలలో భారత దేశంలో ఉన్న అన్ని చట్టసభలలో పని చేశాను. జిల్లా పరిషత్‌లో పనిచేసినా.. శాసనమండలిలో అనుభవమున్నది. శాసనసభ్యుడుగా, పార్లమెంట్ సభ్యుడుగా అనుభవం ఉన్నది. సరాసరిగా ఏ మంత్రి బాధ్యత చేపట్టకపోయినా ఈరోజు పెద్దలందరి సహకారంతోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో నా బాధ్యతను నిర్వహిస్తున్నా. దీనికి ప్రధానమైన కారణము ప్రజలకు ఏదైనా చేయాలి అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు మేలు జరిగే విధంగా ఆలోచన చేయాలి ప్రపంచంతో పోటీ పడాలి అనే ఆలోచన.. మనకు ఏ విజ్ఞత ఉండాలి ఏ విజ్ఞానం ఉండాలి అనే దానిమీద ఆలోచన చేసి ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నా. ఈ విషయంలో నేను ఇచ్చే సూచన ఒక్కటే. స్వతంత్రం వచ్చినప్పుడు జామిందార్ల దగ్గర జాకీర్దారుల దగ్గర భూస్వాముల దగ్గర లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ఆనాడు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు అగ్రికల్చర్ సీలింగ్ తీసుకొచ్చి లక్షలాది ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకొని ఆదివాసీలకు బలహీన వర్గాలకు భూమిలేని నిరుపేదలకు గుర్తింపు గౌరవమే భూమి అని చెప్పి అసైన్మెంట్ పట్టాల పేరు మీద లేకపోతే పోడు భూముల పట్టాల పేరు మీద ఆదివాసులకు దళితులకు భూములు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్లకు స్థలాలు ఇచ్చారు. ఈరోజు ప్రభుత్వం దగ్గర పంచడానికి భూమి లేదు మీరందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి పేదలకు పంపకాలు జరిగిపోయినప్పుడు ఏమైనా చేయాలంటే, పేదలకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలంటే చాలా కష్టమైన పరిస్థితి. ఈరోజు ప్రభుత్వం వైపు నుంచి భూముల ఆశించడమో ఇతర ఏదైనా ఆర్థికంగా ఆశించకంటే మా ప్రభుత్వం ఇవ్వగలిగింది విద్యనే. విద్య ఒక్కటే మీ జీవితాలను మారుస్తుంది. విద్య ఒక్కటే మీ తల్లిదండ్రులను ఆత్మగౌరంతో తలెత్తుకునే విధంగా సమాజంలో నిలబెడుతుంది. విద్య రాని వాడు వింత పశువు అని ఎప్పుడో పెద్దలు చెప్పేది. ఈరోజు సమాజంతో పోటీ పడాలి అని అంటే ఈ సమాజంలో అభివృద్ధి చెందిన పౌరులుగా మీకు గుర్తింపు రావాలి అని అంటే మీరు విద్యలో రాణించాలి. అందుకే ఈ రోజు విద్యనే ప్రథమ ప్రాధాన్యత కింద మా ప్రభుత్వం తీసుకొని ముందుకెళ్తుంది. ఎడ్యుకేషన్ ఇస్ మై టాప్ ప్రయారిటీ అందుకే ఈరోజు ఒక్క ట్రిబుల్ ఐటీయే కాదు, ఇంజనీరింగ్ కాలేజ్, లా కాలేజ్ కూడా ఈరోజు పాలమూరు యూనివర్సిటీలో మహబూబ్ నగర్ జిల్లాకు ఇవ్వడం జరిగింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విత్ 25 ఎకరాల్లో క్యాంపస్ కు 200 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంతకు ముందు వేదిక మీద ప్రిన్సిపల్ సెక్రటరీని కలెక్టర్ ని, ఎస్పీని చూశాం. ఈరోజు వాళ్ళ నేపథ్యము ఊర్లో ఉన్న భూమి కాదు వాళ్ళ నేపథ్యం వాళ్ళ చదువు. చదువు ఉంది కాబట్టే దామోదర్ రాజు నరసింహ వాళ్ళ ఫాదర్ మంత్రి. దామోదర రాజనర్సింహ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో నుంచి ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ చదువుకున్నాడు కాబట్టి ఇంటరాక్ట్ అవుతున్నాడు. ఈరోజు ఒక మినిస్టర్ గా ఏ శాఖ ఇచ్చిన కూడా సమర్థవంతంగా ఎందుకు నిర్వహించగలుగుతున్నాడు అంటే చదువుకున్నాడు కాబట్టి. రేపటి భవిష్యత్తు కూడా చదువు మీదనే ఆధారపడి ఉంటుంది. చదువు లేకపోతే మన భవిష్యత్తు గాఢాంధకారం అవుతుంది. అందుకే ఈ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ,లా కాలేజ్ ఇవ్వగలిగాం ఇంజనీరింగ్ కాలేజ్ మెడికల్ కాలేజ్ లా కాలేజ్, ట్రిబుల్ ఐటీ ఏమేమి కావాలో అన్నిటిని ఈరోజు మనం తెచ్చుకున్నా. ఇవ్వగలిగిన స్థానంలో మనం ఉన్నాం. ఈ రోజు మనం సంతకం పెడితే పాలమూరు జిల్లా వాడు సంతకం పెడితే ఏదైనా జరుగుతుంది. మీరు చదువుకొని చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలబడే విధంగా ముందుకు వెళ్లాలి. ఇక్కడున్న విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా నా సూచన ఒక్కటే. నిబద్ధత చాలా ముఖ్యం నిబద్ధత లేని చదువు గాని నిబద్ధత లేని జీవితం ప్రయాణం గాని మీకు ఉపయోగ ఉండదు. మీరు క్రమశిక్షణతో కూడుకున్న విద్యను నేర్చుకోండి. 25 సంవత్సరాల వయసొచ్చే వరకు కష్టపడండి. ఆ తర్వాత 75 సంవత్సరాలు మీరు సుఖమైన జీవితం ఉంటుంది. చదువు మీ జీవితంలో సమాజంలో మీకు గౌరవం తెచ్చిపెడుతుంది. నిన్నటి వరకు మనల్ని పట్టించుకోని వాళ్ళు కూడా ఇయ్యాల మీరు సివిల్స్ కు సెలెక్ట్ అయితే ప్రతి ఒక్కరు మీ ఇంటికి వచ్చి గౌరవిస్తారు. సివిల్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యేవాళ్ళు కూడా మనం స్కాలర్షిప్ ఇస్తున్నాం. మీరు హై టార్గెట్ పెట్టుకోండి. దాని ప్రకారం కష్టపడండి. తప్పకుండా ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. దేశంలో ఏ మూలకి వెళ్ళిన తెలంగాణ వాళ్ల పాలమూరు వాళ్ల ఐఏఎస్ ఐపీఎస్ లు ఇతర రాష్ట్రాలలో ఉండాలి. మన వాళ్లు ఎవరైనా ఐఏఎస్ఐ లు ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు అత్యధికంగా వస్తాయి. తప్పకుండా మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. సంవత్సరం లోపు ట్రిబుల్ ఐటీ బిల్డింగ్ క్యాంపస్ క్రియేట్ చేసే చదువుకోడానికి ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా కన్న తల్లిదండ్రులను పుట్టి పెరిగిన ఊరును మరువకండి. కన్నతల్లిదండ్రులకు గౌరవం ఇవ్వని వాళ్ళు కన్న తల్లిదండ్రులను మంచిగా చూసుకోని వాళ్ల ఏ స్థాయిలో ఉన్నా నిష్ప్రయోజనమే అని సీఎం తెలిపారు. అంతకు ముందు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. 2008 లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయంలో బాసర ట్రిబుల్ ఐటీకి శంకుస్థాపన జరిగిందని, మళ్ళీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హాయంలో ఇక్కడ ట్రిబుల్ ఐటీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని అన్నారు. విద్యా, వైద్యం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ విజన్ తో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఇక్కడ జైలు వస్తుండే. కానీ అది వద్దు మాకు ట్రిబుల్ ఐటీ కావాలని సీఎం ను కోరగానే మంజూరు చేశారని తెలిపారు. ఇంతటితో అయిపోలేదని విద్యార్థులకు 22 రకాల వస్తువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి అని ఆయన ఆకాంక్షించారు. గతంలో జడ్చర్ల లో 50 శాతం ఉత్తీర్ణత ఉండేదని, ఇప్పుడు 91 శాతం సాధించిందని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న వాళ్లే ఉన్నత స్థాయికి ఎదిగారని ఆయన చెప్పారు. జడ్చర్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చిందని, నవోదయ స్కూలు కూడా ఎంపీ అరుణ జడ్చర్ల కే మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన 13 మంది విద్యార్థులలో 5 మంది విద్యార్థులు జడ్చర్లకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రానా, సీఎం కార్యాలయం ముఖ్య కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, ట్రిబుల్ ఐటీ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.